ఆవగాహన సదస్సులో మాట్లాడుతున్న జడ్జి విక్రమ్

క్యాన్సర్ నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

జనగామ రూరల్, ఫిబ్రవరి 4 : మానవాళికి ప్రాణాంతకంగా మారిని క్యాన్సర్ వ్యాధి నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్ అన్నారు. మంగళవారం జనగామ మండలం పసరమడ్ల శివారు చంపక్ హిల్స్‌లోని మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో లీగల్ సర్వీసెస్ అథార్టీ ఆధ్వర్యంలో క్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వహించారు. విక్రమ్ మాట్లాడుతూ క్యాన్సర్‌పై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు రోగ నిర్ధారణ, నివారణకు చికిత్సపై చైతన్యపర్చాలన్నారు. నాణ్యమైన ఆహారం తీసుకోవడంతోపాటు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. క్యాన్సర్ రోగులకు మానసికంగా మద్దతు అవసరమన్నారు. డీఎంహెచ్‌వో మల్లికార్జున్ మాట్లాడుతూ శరీరంలో ఏదైనా భాగంలో గడ్డలు కనిపించినా, శరీర బరువు అకస్మాత్తుగా తగ్గినా వైద్యపరీక్షలు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ గోపాల్‌రావు, మాతాశిశు ఆరోగ్య సంరణ కేంద్రం సూపరింటెండెంట్ మధుసూదన్ పాల్గొన్నారు.

విద్యార్థినులు అన్నిరంగాల్లో రాణించాలి

బచ్చన్నపేట(నర్మెట) ఫిబ్రవరి 4 : చదువుతోపాటు అన్నిరంగాల్లో విద్యార్థినులు రాణించాలని వక్తలు కోరారు. సమాజంలోని పలు అంశాలపై గిరిజన విద్యార్థులకు మరింత అవగాహన కల్పించేందుకు హైదరాబాద్‌కు చెందిన ఎన్జీవో వాయిస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నర్మెటలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఐటీడీఏ ఏటూరునాగారం ప్రాజెక్టు ఆఫీసర్ చిత్రామిశ్రా ఆదేశాల మేరకు ప్రభుత్వ గిరిజన పాఠశాలలో తొమ్మిది రోజులుగా 7, 8 తరగతుల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నారు. ఫీల్డ్ కో ఆర్డినేటర్ మోక్ష మాట్లాడుతూ సైబర్ మోసాలపై విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు కృష్ణ మాట్లాడుతూ బాలురతో సమానంగా బాలికలు చదువులో ముందుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, జ్యోతి, వినోద, రజిని, సాంబక్క, సంస్థ ప్రతినిధులు ప్రగతి, సమీన్ తదితరులు పాల్గొన్నారు.

యాకూబ్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న వైద్యులు

రోడ్డు ప్రమాద బాధితుడికి చేయూత

రఘునాథపల్లి, ఫిబ్రవరి 4: గత సంవత్సరం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండల కేంద్రానికి చెందిన గంధం యాకూబ్ రెండు కాళ్లకు తీవ్ర గాలయ్యాయి. ఈ నేపథ్యంలో ఆయుష్ దవాఖాన వైద్యాధికారి కల్నల్ భిక్షపతి బాధితుడికి చేయూతనందించారు. యాకూబ్ ఆరోగ్య పరిస్థితిని మంగళవారం ఆర్థోపెడిక్ వైద్యుడు గౌతమ్‌రెడ్డితో కలిసి ఆయన తెలుసుకున్నారు. ఎక్స్‌రే, వాడిన మందులను పరిశీలించారు. బాధితుడు నడువలేని స్థితిలో ఉండగా ప్రథమ చికిత్స చేసి మందులు అందించారు. వైద్యానికి రోజుకు సుమారు రూ.2 వేలు అవసరమని, వీటిని తాను సమకూరుస్తానని భిక్షపతి తెలిపారు. దీంతో గ్రామస్తులు భిక్షపతిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కొళ్ల రవిగౌడ్, కట్ల సదానందం, యాదగిరి పాల్గొన్నారు.

7 నుంచి మల్కాపూర్‌లో జిల్లా స్థాయి క్రీడలు

చిల్పూరు, ఫిబ్రవరి 4 : మండలంలోని మల్కాపూర్‌లో ఈ నెల 7, 8, 9 తేదీల్లో జిల్లా స్థాయి గ్రామీణ క్రీడలు నిర్వహిస్తున్నట్లు కబడ్డీ అసోసియేషన్ మండల అధ్యక్షుడు ఉద్దెమారి రాజ్‌కుమార్, టోర్నమెంట్స్ ఆర్గనైజింగ్ సెక్రెటరీలు అజయ్, రణదీప్, ఉదయకిరణ్ తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని గ్రామీణ స్థాయి క్రీడాకారులు టోర్నమెంట్స్‌కు రావాలని సూచించారు. విజేతల్లో ప్రథమ బహుమతిగా రూ. 20,016, ద్వితీయ రూ.15016, తృతీయ రూ.10,016, నాలుగో బహుమతిగా రూ.6, 016 అందజేస్తామని వారు తెలిపారు పూర్తి వివరాలకు 90006 23012, 7702629608, 8639697409 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUILDING FOR SALE



★H.No: 2-6-75, Circuit House, Nakalgutta Hanamkonda, Ground floor Bldg, 160.7 Sq.yds, 1000 sqft RCC buildup area, East Facing, 1.15 Cr. Clear tittle, Brokers pls excuse. **Contact: 9949912347, 999896 12347, 63025 53816.**
NTW-332462

CHANGE OF NAME
I, **RKMOURYA GHANAPURAM S/o. RAMASWAMY** R/o. H.No. 20-98/A1, Jai Bheem Nagar. Thorrur municipality and Mandal. Mahabubabad district. Changed my name from **GANAPURAM RAMAKRISHNA, S/o. RAMASWAMY** to **RKMOURYA GHANAPURAM S/o RAMASWAMY** for all purposes.

CHANGE OF NAME
I, **SYEDA MAHEK, W/o. SYED SADIQ** R/o. H.No. 3-9, Madipally Village of Thorrur Mandal. Mahabubabad district. Changed my name from **THIRUNAGARI YAMUNA D/o. THIRUNAGARI VIDYASAGER,** to **SYEDA MAHEK, W/o. SYED SADIQ** for all purposes.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

బచ్చన్నపేట పోలీస్‌స్టేషన్‌లో మాజీ సర్పంచ్‌లు

దేవరుప్పుల పోలీస్‌స్టేషన్‌లో మాజీ సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు

చలో అసెంబ్లీని అడ్డుకున్న పోలీసులు

- జిల్లాలోని పలుమండలాల్లో మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్
- సర్కారు అప్రజాస్వామిక చర్యలపై బీఆర్ఎస్ నాయకుల ఆగ్రహం

నర్మెట, తరిగొప్పుల పోలీస్ స్టేషన్లలో మాజీ సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు

బచ్చన్నపేట,(నర్మెట)/తరిగొప్పుల/దేవరుప్పుల, ఫిబ్రవరి 4 : పెండింగ్ బిల్లుల కోసం మాజీ సర్పంచ్‌లు చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. బచ్చన్నపేట, నర్మెట, తరిగొప్పుల, దేవరుప్పుల మండలాల్లోని ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లను మంగళవారం తెల్లవారుజామున అరెస్ట్ చేసి ఠాణాలకు తరలించారు. నర్మెట సీఐ అబ్బయ్య, బచ్చన్నపేట ఎస్సై హమీద్ నేతృత్వం లో మండలంలోని మాజీ సర్పంచ్‌లు వడ్డేపల్లి మల్లారెడ్డి, కోనేటి స్వామి, కలీల్‌అజాం, ముశిని సునీతారాజుగౌడ్, పర్వతం మధుప్రసాద్, కవితారాజనర్సయ్యతో పాటు పలువురిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ ఐదేళ్లు ప్రజలకు సేవ చేయడంతోపాటు అభివృద్ధి పనులకు అప్పులు చేశామన్నారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరితే అరెస్టు చేయించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ, 1300 కోట్ల వరకు మాజీ సర్పంచ్‌లకు ప్రభుత్వం బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు. అనంతరం వీరిని సొంత పూచికత్తుపై పోలీసులు విడిచి పెట్టారు.

బిల్లులు చెల్లించే వరకూ ఊరుకోం..

పెండింగ్ బిల్లులు చెల్లించే వరకూ ఆందోళన కొనసాగిస్తామని తరిగొప్పుల మాజీ సర్పంచ్ దామెర ప్రభుదాస్ అన్నారు. మాజీ సర్పంచ్‌లు అసెంబ్లీకి వెళ్లకుండా పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేయడాన్ని ఆయన ఖండించారు. గ్రామాల అభివృద్ధి కోసం అప్పులు తెచ్చి ఖర్చు చేస్తే ఇప్పటికీ బిల్లులు చెల్లించడంలేదన్నారు. మాజీ సర్పంచ్‌లపై సర్కారు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నదన్నారు. తరిగొప్పుల మండలంలో ముందస్తు అరెస్టయిన వారిలో మాజీ సర్పంచ్‌లు ముక్కెర బుచ్చిరాజ్‌యాదవ్, బెల్లం రాజు, భుక్యా రవి, రాజు, కృష్ణమూర్తి ఉన్నారు.

మాజీ సర్పంచ్‌ల అరెస్ట్ అప్రజాస్వామికం

పెండింగ్ బిల్లుల విడుదల కోసం చలో అసెంబ్లీ చేపట్టిన మాజీ సర్పంచ్‌లను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ దేవరుప్పుల మండల అధ్యక్షుడు తీగల దయాకర్ అన్నారు. మండలంలోని సింగరాజుపల్లి, మన్‌పహాడ్, నల్లకుంట తండా, ధరావత్ తండా, రామరాజుపల్లి, చినమడూరు గ్రామాల మాజీ సర్పంచ్‌లను పోలీస్‌స్టేసన్ తరలించడాన్ని ఆయన ఖండించారు. గ్రామాలను అభివృద్ధి చేయడం వారు చేసిన నేరమా అని ప్రశ్నించారు. తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. పెండింగ్ బిల్లులు చెల్లించే వరకూ పోరాటం కొనసాగుతుందన్నారు. అరెస్టయిన వారిలో మాజీ సర్పంచ్‌లు గోపాల్‌దాస్ మల్లేశ్, వర్రె మధుయాదవ్, బానోత్ రాజన్ననాయక్, బానోత్ గేమానాయక్, బండి నర్సింహులు, వంగ అర్జున్, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ధరావత్ రాంసింగ్, ప్రధాన కార్యదర్శి చింత రవి, జోగు సోమనర్సయ్య, చింత పరశురాములు ఉన్నారు.

కొనసాగుతున్న ఇంటర్ ప్రాక్టికల్స్

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 4 : జిల్లాలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదివే జనరల్, ఒకేషనల్ విభాగం విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు మంగళవారం కొనసాగినట్లు డీఐఈవో జితేందర్‌రెడ్డి తెలిపారు. రెండో రోజు జిల్లాలోని 8 పరీక్ష కేంద్రాల్లో ఉదయం జరిగిన ప్రాక్టికల్స్‌కు జనరల్ అండ్ ఒకేషనల్ విభాగం విద్యార్థులు మొత్తం 1331 మందికిగాను 1239 మంది హాజరయ్యారని ఆయన వెల్లడించారు. 92 మంది గైర్హాజర్ అయినట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం జరిగిన ప్రాక్టికల్స్‌కు జనరల్ అండ్ ఒకేషనల్ విభాగం విద్యార్థులు మొత్తం 1153 మందికిగాను 1108 మంది హాజరుకాగా, 45 మంది గైర్హాజర్ అయినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాలను డీఐఈవో జితేందర్‌రెడ్డి పరిశీలించగా, స్టేషన్‌ఘన్‌పూర్, నర్మెట పరీక్ష కేంద్రాల్లో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లో డీఈసీ మెంబర్లు, విద్యాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు.

ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో విజయశ్రీ

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 4 : వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఎంపీడీవో విజయశ్రీ అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. విజయశ్రీ మాట్లాడుతూ త్వరలో సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నందున అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. రాజకీయ పార్టీలు ఎన్నికల నిబంధనలు పాటిస్తూ అధికారులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు జూలుకుంట్ల శిరీశ్‌రెడ్డి, మాచర్ల గణేశ్, జీడి రమేశ్, మునిగల రమేశ్, గాదె పృథ్వీ, అక్కనపల్లి సాయి, తెల్లాకుల రామకృష్ణ, రమణ, రడపాక ప్రదీప్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై ఎంపీడీవో సమీక్ష

బచ్చన్నపేట : స్థానిక సంస్థల ఎన్నికలు సమీపించిన నేపథ్యంలో మండలంలోని ఓటరు జాబితాపై ఎంపీడీవో మల్లికార్జున్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం ఓటర్లు 39,396 ఉన్నారని మల్లికార్జున్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

'స్థానిక' ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

- జనగామ మార్కెట్ మాజీ చైర్‌పర్సన్ ప్రేమలతారెడ్డి
- పలు గ్రామాల్లో క్లస్టర్ సమావేశాలు

చౌడారంలో మాట్లాడుతున్న ప్రేమలతారెడ్డి

బచ్చన్నపేటలో మాట్లాడుతున్న తాళ్ల సురేశ్‌రెడ్డి

జనగామ రూరల్, ఫిబ్రవరి 4 : వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్‌పర్సన్ గాడిపల్లి ప్రేమలతారెడ్డి కోరారు. మంగళవారం జనగామ మండలంలోని చౌడారం మరిగడి, చీటకోడూరులో బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. ప్రేమలతారెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ గెలుపు కోసం పాటుపడాలన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆమె విమర్శించారు. దీనిపై ప్రజలకు వివరించి కాంగ్రెస్‌ను ఓడించాలన్నారు. ఆయా సమావేశాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరగోని యాదగిరిగౌడ్, క్లస్టర్ ఇన్‌చార్జిలు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, మాజీ కౌన్సిలర్లు మారబోయిన పాండు, నాగరాజు, సమద్, జనగామ పట్టణ యూత్ అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్, గ్రామ అధ్యక్షులు సలేంద్ర కొమురయ్య యా దవ్, ఒంటెరు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు కొమురయ్య, శ్రీనివాస్, నాయకులు యా సారపు ప్రవీణ్, పె ద్దులు, రాజు, రాములు, శ్రీను, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విజయానికి కార్యకర్తలు కృషి చేయాలి

బచ్చన్నపేట : త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జి, జనగామ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు గంధమల్ల నరేందర్ అధ్యక్షతన మంగళవారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు ధర్మపురి శ్రీనివాస్, తుంగ సతీశ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదని, దీనిపై ప్రజలకు వివరించాలని సురేశ్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, నాయకులు పందిపెల్లి సిద్దిరాంరెడ్డి, మహేందర్‌రెడ్డి, కైసర్, బొడిగం గోవర్దన్ రెడ్డి, సందీప్‌గౌడ్, సతీశ్‌కుమార్, జితేందర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, షబ్బీర్, విజయ్, నరేశ్, విజయ్, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

తల్లిదండ్రులు, శిశువుతో డాక్టర్ కావ్యారావు

క్యాన్సర్ భర్తతో ఐవీఎఫ్ ద్వారా ఆరోగ్యవంతమైన శిశువు

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 4 : క్యాన్సర్ భర్తతో ఐవీఎఫ్ ద్వారా ఆరోగ్యవంతమైన శిశువు పుట్టాడని ఒయాసిస్ ఫెర్టిలిటీ రీజినల్ మెడికల్ హెడ్ డాక్టర్ జలగం కావ్యారావు తెలిపారు. శనివారం హనుమకొండలోని ప్రెస్‌క్లబ్‌లో ఆమె మాట్లాడుతూ.. జనగామ జి ల్లా రఘునాథపల్లి మండలం జాఫర్‌గూడేనికి చెం దిన రవికి క్యాన్సర్ నిర్ధారణ అయింది. వారికి ఇంకా పిల్ల లు లేరు. కీమోథెరపీ తర్వాత సంతానం కలిగే అవకాశాలు తగ్గిపోతాయని తెలుసుకున్న వారు ఒయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్‌ను ఆశ్రయించారు. రవి వీర్యం సంరక్షించి ఐవీఎఫ్ ప్రక్రియ ద్వారా స్వరూపకు ఆరోగ్యవంతమైన శిశువు జన్మించాడని చెప్పారు. కీమోథెరపీ వల్ల ఫెర్టిలిటీ ప్రభావితమవుతుందని, దాన్ని సంరక్షించుకోవడం సాధ్యమని మరింత మందికి తెలియజేయాలని కావ్యారావు వివరించారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 4 : డివిజన్ కేంద్రంలోని తిరుమలనాథ స్వామి ఆలయం ఆవరణలో ఆంజనేయస్వామి గుడి నిర్మాణానికి మాజీ వార్డు సభ్యురాలు గట్టు శ్రీవాణివెంకటస్వామి దంపతులు మంగళవారం రూ.5,116 విరాళంగా అందించారు. అర్చకుడు రమణాచారికి నగదును అందించాడు.

'లక్ష డప్పులు-వెయ్యి గొంతులు' విజయవంతం చేయాలి

పాలకుర్తి, ఫిబ్రవరి 4: ఎస్సీ వర్గీకరణే ధ్యేయంగా ఈ నెల 7వ తేదీన హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించే లక్ష డప్పులు-వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చెరిపెల్లి యాదగిరి స్వామి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో దీనికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో నిర్వహించే మహాప్రదర్శనకు ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడం దారుణమన్నారు. అయినా తమ పోరాటాన్ని ఆపేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జలగం నరేశ్, గుమ్మ డి రాజుల సాంబయ్య, దండు రాంచందర్, గుగ్గిళ్ల ఎల్లయ్య, గాదెపాక భాస్కర్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి నాగన్న, భరత్ పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అధికారులు

జఫర్‌గఢ్‌లో మాట్లాడుతున్న అధికారులు

నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 4 : ఈ నెల 10వ తేదీన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జనార్దన్, ఎంపీడీవో విజయశ్రీ తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నులిపురుగుల నివారణ దినోత్సవ వాల్‌పోస్టర్‌ను ఎంఈవో కొమురయ్య, డాక్టర్లు జ్యోతిర్మయి, ప్రణీతతో కలిసి ఆవిష్కరించారు. డాక్టర్ జనార్దన్ మాట్లాడుతూ 1 నుంచి 19 ఏళ్లలోపున్న వారు స్టేషన్ ఘన్‌పూర్ పీహెచ్‌సీ పరిధిలో 10,700 మంది, ఇప్పగూడం పీహెచ్‌సీ పరిధిలో 2,900, తాటికొండ పీహెచ్‌సీ పరిదిలో 1,300 మంది ఉన్నారని తెలిపారు. ఈ నెల 10న నులిపురుగు నివారణ మందులు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీవో నర్సింగం, జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం సంపత్ తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో టాస్క్‌ఫోర్స్ సమావేశం

జఫర్‌గఢ్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ రాజమల్లు, కూనూరు పీహెచ్‌సీ డాక్టర్ రాజమౌళి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ నెల 10న నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించాలన్నారు. 19 ఏళ్లలోపు పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు వేయించాలని వారు సూచించారు. అనివార్య కారణాలతో అందుబాటులో లేనివారికి ఈ నెల 17న మాత్రలు వేయించాలన్నారు. ఈ సమావేశంలో మెడికల్ ఆఫీసర్ .డాక్టర్ భారతి, సీహెచ్‌వో డాక్టర్ రజనీదాస్, ఇందిర, సునీత, తహసీల్దార్ శంకరయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌ను పరామర్శిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

మాజీ ఎమ్మెల్యే ఆరూరికి మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

జఫర్‌గఢ్, ఫిబ్రవరి 4: వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ తల్లి ఆరూరి వెంకటమ్మ సోమవారం మృతి చెందిన నేపథ్యంలో సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మంగళవారం ఉప్పుగల్లుకు వచ్చారు. అరూరి రమేశ్‌ను పరామర్శించి వెంకటమ్మ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలతో నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట జిల్లా వైద్య విధాన పరిషత్ అధికారి డాక్టర్ సుగుణాకర్‌రాజు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వాసుపత్రుల్లోనే మెరుగైన వైద్యం : ఏసీపీ

భీంశర్మకు బీపీ పరీక్ష చేస్తున్న డాక్టర్ సౌఖ్య

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 4 : ప్రభుత్వాసుపత్రుల్లోనే మెరుగైన వైద్యం, మెడిసిన్ లభిస్తుందని ఏసీపీ భీం శర్మ అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ సౌఖ్య ఏసీపీకి రక్త, బీపీ పరీక్షలు చేశారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలో శిక్షణ పొందిన, అనుభవం ఉన్న వైద్యులు ఉంటారని తెలిపారు. మెరుగైన వైద్యంతోపాటు మెడిసిన్ ఇస్తున్నందున ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

కలెక్టరేట్‌లో అంగడి వేలం నిర్వహిస్తున్న అధికారులు

అంగడి వేలంతో రూ.14.52 లక్షల ఆదాయం

లింగాలఘనపురం, ఫిబ్రవరి 4 : మండలంలోని జీడికల్ వీరాచల సీతారామ చంద్రస్వామి ఆలయానికి అంగడి వేలం ద్వారా రూ.14.52 లక్షల ఆదాయం సమకూరింది. దీనికి సంబంధించిన వివరాలను ఆలయ ఈవో వంశీ విలేకరులకు వెల్లడించారు. జనగామలోని కలెక్టర్ కార్యాలయంలో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ వెంకట లక్ష్మి సమక్షంలో 2025 ఏప్రిల్ 1 నుంచి 2026 మార్చి 31 వరకు అంగడిలో క్రయవిక్రయాల టెండర్లకు మంగళవారం వేలం నిర్వహించారు. ఏడుగురు వేలంపాటలో పాల్గొనగా, రఘునాథపల్లి మండలం ఖిలాషాపురానికి చెందిన కావటి రాజయ్య రూ.14.52 లక్షలకు దక్కించుకున్నాడని ఆలయ ఈవో వంశీ వివరించారు. గత సంవత్సరం రూ. 13.11 లక్షలు సమకూరాయని తెలిపారు. షెడ్యూల్డ్ ఫారాలను విక్రయించడం ద్వారా అదనంగా రూ.35 వేలు లభించాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనగామ ఉప్పలమ్మదేవాలయ ఈవో కేకే రాములు, జీడికల్ ఆలయ చైర్మన్ ఏలె నరసింహామూర్తి, సిబ్బంది రాజేందర్‌రెడ్డి, భరత్‌కుమార్, మల్లేశం పాల్గొన్నారు.

దివ్యాంగులు, వయోవృద్ధులకు ఉపకరణాలు

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 4 : దివ్యాంగుల, వయోవృద్ధులకు సహాయ ఉపకరణాలు అందించేందుకు మంగళవారం స్థానిక రైతువేదికలో ఎంపిక శిబిరం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులు శిబిరం నిర్వహించినట్లు జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్ తెలిపారు. 35 మంది దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్ కోసం, 25 మంది ఇతర సహాయ ఉపకరణాలకు దరఖాస్తు చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన ఆలింకో కంపెనీ అధికారులు రష్మీ రంజన్‌శెట్టి, రాజబాబు, అభిషేక్, అఖిలేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి రాజు, సుధాకర్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 4 : ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండలంలోని తాటికొండలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే సమాచారం మేరకు ఆర్ఐ శ్రీకాంత్ తనిఖీ చేశారు. తాటికొండలోని వాగు నుంచి ఇసుకతో వెళ్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసి పోలీసులకు అప్పగించారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

కేంద్ర ప్రభుత్వ విధానాలపై సీఐటీయూ నిరసన

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 4 : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతోపాటు ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నిరసిస్తూ మంగళవారం జిల్లా కేంద్రంలో సీఐటీయూ నాయకులు కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాపర్తి రాజు, సుంచు విజేందర్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ పేదల కడుపుకొట్టి కార్పొరేట్లకు సంపదను దోచిపెట్టేలా ఉందని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనాలు పెంచే ఆలోచన కేంద్ర ప్రభుత్వం చేయలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూడిద ప్రశాంత్, గంగరబోయిన మల్లేశ్ రాజ్, లింగం, వెంకటేశ్, శివ, ఉపేందర్, నవీన్ పాల్గొన్నారు.

కుక్కల దాడిలో మృతి చెందిన గొర్రెలు

పిచ్చికుక్కల దాడిలో 20 జీవాలు మృతి

పాలకుర్తి, ఫిబ్రవరి 4: పిచ్చికుక్కల దాడిలో 20 గొర్రెలు మృతి చెందిన ఘటన మండలంలోని చెన్నూరులో చోటు చేసుకుంది. బాధితుడు జోగు మల్లయ్య కథనం ప్రకారం.. రోజు వారీలాగే జీవాలను సోమవారం రాత్రి దొడ్లో తోలాడు. మంగళవారం తెల్లవారుజామున పిచ్చి కుక్కలు గొర్రెల మందపై దాడి చేశాయి. దీంతో 20 జీవాలు మృత్యువాతపడ్డాయి. మల్లయ్య, అతడి కుమారుడు అశోక్ మృతి చెందిన జీవాలను చూసి బోరున విలపించారు. ఈ ఘటనలో సుమారు రూ.లక్షా 50 వేల నష్టం వాటిల్లిందని తెలిపారు. ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.